A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 58 ఆదివారం - 27-ఆగస్ట్ - 2023 పేజీలు 4. వేల :4 /

# ఇన్ని తప్పులు చేసిన వ్యక్తికి ప్రజలు రుణపడి ఉండాలట!: చంద్రబాబు


**- టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన చంద్రబాబు - జగన్ ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోందని విమర్శలు**

**- మరో ఆర్నెల్లలో జగన్ ఇంటికి పోవడం ఖాయమని వెల్లడి - హామీల అమలుపై వైసీపీ నేతలు చెప్పేవన్నీ అబద్ధాలేనని స్పష్టీకరణ**

**- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు తమతో కలిసి రావాలని పిలుపు**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఇవాళ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికార వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోందని అన్నారు. మరో 6 నెలల్లో జగన్ ఇంటికి పోవడం ఖాయమని తెలిపారు.

98 శాతం హామీలు అమలు చేశామంటూ వైసీపీ నేతలు చెప్పేవన్నీ అబద్ధాలేనని చంద్రబాబు స్పష్టం చేశారు. పథకాల్లో కోతలు విధించి కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచేశారని మండిపడ్డారు. ప్రజలపై రూ.50 వేల కోట్ల విద్యుత్ భారం మోపారని తెలిపారు. ఇన్ని తప్పులు చేసిన వ్యక్తికి ప్రజలు రుణపడి ఉండాలట అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్ర పరిస్థితి ఏమిటో ప్రజలకు చెప్పాలని టీడీపీ శ్రేణులకు నిర్దేశించారు. ఈ నాలుగున్నరేళ్లలో ఏం నష్టపోయారో ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చేతివృత్తులు, కులవృత్తులకు అండగా ఉంటామని తెలిపారు. పేదలను ధనికులుగా మార్చడమే తమ పూర్ టు రిచ్ కార్యాచరణ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ అనేదే మన నినాదం అని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. నిన్నిక భరించలేం... బై బై జగన్... ఇదే అందరి నినాదం ఆవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా ఈ నెల 28 నుంచి ఆందోళనలు చేపడుతున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. జగన్, పెద్దిరెడ్డి, జే గ్యాంగ్ రూ.40 వేల కోట్ల విలువైన ఇసుకను దోచేశారని ఆరోపించారు. ఇక, టీటీడీ బోర్డు సభ్యులుగా నేరగాళ్లకు స్థానం కల్పిస్తారా? అంటూ చంద్రబాబు మండిపడ్డారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఉన్న వ్యక్తికి టీటీడీ బోర్డులో స్థానం కల్పిస్తారా? అని ప్రశ్నించారు. అప్రూవర్ గా మారడమంటే తప్పు చేశానని ఒప్పుకోవడమే కదా అని అన్నారు. అలాంటప్పుడు, తప్పు చేసిన వ్యక్తికి టీటీడీ బోర్డులో ఎలా స్థానం కల్పించారని చంద్రబాబు నిలదీశారు. టీటీడీలో నియామకాలు సహా జగన్ చేసే తప్పులన్నీ ప్రజలకు



వివరించాలని టీడీపీ శ్రేణులకు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పుంగనూరు, అంగళ్లు ఘటనల్లో 92 మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని గుండెల్లో పెట్టుకుంటామని భరోసా ఇచ్చారు.



## ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది.

**- నారా లోకేష్ హామీ**

ఆంధ్ర ప్రగతి నూజివీడు,ఆగస్టు 24:
ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శుక్రవారం ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడు వచ్చిన సందర్భంగా పాదయాత్రలో ఏపీ ఎంఆర్పిఎస్ పేరుపోగు వెంకటేశ్వరావు మాదిగ పిలుపుమేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కలపాల సురేష్ బాబు మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాది ప్రసాదరావు బృందం పాదయాత్రలో కలిసి ఎస్సి వర్గీకరణకు మద్దతు ఇవ్వలని కోరారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎస్.సి. వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ఏపీ ఎంఆర్పిఎస్ నేతలకు హామీ ఇచ్చారు.తమ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని కూడా ఆయన పునరుద్ఘాటించారు. సామాజిక న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణకు తమ సానుకూలతను వ్యక్తం చేస్తున్నట్టు ఆయన చెప్పారు.ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, ఎన్టీఆర్ జిల్లా నాయకులు విద్యాధరరావు, రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ

**- 45 రోజుల పాటు బాబు పర్యటన - అచ్చన్నాయుడు వెల్లడి**



అమరావతి,ఆగస్ట్26


సెప్టెంబరు 1 నుంచి 45 రోజుల పాటు 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ' పేరిట చంద్రబాబు పర్యటన రాయలసీమ నుంచి ప్రారంభమవుతుదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నేతఅత్వంలో ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన అచ్చెన్నాయుడు.. వైసిపి ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అభియోగాలు ఎదుర్కొంటున్న శరత్‌చంద్రారెడ్డిని బోర్డు
సభ్యుడిగా ఎంపిక చేశారని అచ్చెన్న విమర్శించారు. సీఎం జగన్ పెట్టిన కష్టాలు మర్చిపోకుండా కార్యకర్తలు మరింత కసితో పని చేయాలి. 'ఇసుక సత్యాగ్రహం' పేరుతో ఈ నెల 28నుంచి మూడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాం. సెప్టెంబరు 1 నుంచి 45 రోజుల పాటు 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ' పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. కోటి ఇళ్లను సందర్శించేలా కార్యక్రమాన్ని రూపొందించాం. ప్రభుత్వ తప్పుడు విధానాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లేలా సభలు నిర్వహిస్తాం. ఈ నెల 31న యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా నిర్వహించనున్న సంఘీభావ యాత్రలో జగన్ ప్రభుత్వ బాధితులను భాగస్వామ్యం చేయాలి. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమంలో అధినేత చంద్రబాబు 30 నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. రాయలసీమ నుంచి చంద్రబాబు పర్యటన ప్రారంభమవుతుంది' అని అచ్చెన్న వెల్లడించారు.

## నేనేంటో, నా క్యారెక్టర్ ఏంటో వాళ్లే చెప్పాలి: మంత్రి ధర్మాన



తానెప్పుడూ ప్రజల పక్షమేనని ఏపీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రజల కోసం వాస్తవాలు మాట్లాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. శ్రీకాకుళం కత్తెర వీధిలో ధర్మాన గడప గడపకు... కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన నోరు మూయించాలని విమర్శలు, ఆరోపణలు చేస్తుంటారని, ఎవరో భయపెడితే భయపడిపోయి వెనుకంజ వేసే రకాన్ని కాదని అన్నారు. తాను భూములు దోచుకున్నానని కూడా ప్రచారం చేశారని వెల్లడించారు. ధర్మబద్ధంగా పనిచేస్తుంటే తప్పు అంటున్నారని మండిపడ్డారు. 40 ఏళ్లుగా తన పంథాలో ఎలాంటి మార్పు లేదని, ప్రజల తరఫున నిజాలను నిర్భయంగా మాట్లాడుతూనే ఉన్నానని తెలిపారు. నేనేంటో, నా క్యారెక్టర్ ఏంటో నా సన్నిహితులు, ప్రజలే చెప్పాలని ధర్మాన వ్యాఖ్యానించారు.

## ప్రజాగర్జన సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, ప్రకటించిన రేవంత్ రెడ్డి




పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ కాంగ్రెస్ నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల ప్రజాగర్జన సభలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో దళితులు, గిరిజనులు మోసపోయారన్నారు. వీరిని ఆదుకునేందుకే నేడు ఖర్గే ఇక్కడకు వచ్చారన్నారు. తాము ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు మూడు కార్పోరేషన్ల చొప్పున ఏర్పాటు చేస్తామన్నారు. చేవెళ్ల గడ్డమీద నుండి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు పెంచేలా నిర్ణయం తీసుకుంటామన్నారు.అంబేడ్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని, కాంట్రాక్ట్ పనుల్లో రిజర్వేషన్ ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామని రేవంత్ ఈ సందర్భంగా ప్రకటించారు. రాష్ట్రంలో ఐదు ఐటీడీఏలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదో తరగతి పాస్ అయితే రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15వేలు, డిగ్రీ పూర్తిచేస్తే 25 వేలు, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు రూ.1 లక్ష ఇస్తామని చెప్పారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని, గ్రాడ్యుయేషన్ చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత హాస్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. పోడు భూముల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు.సోనియా గాంధీ సూచనల మేరకు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. దళిత, గిరిజనులను ఆదుకోవడానికే ఈ ఎస్సీ డిక్లరేషన్ అన్నారు. కాగా, అంతకుముందు, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పోస్టర్‌ను విడుదల చేశారు

## రౌడీషీటర్లు, చిల్లర నేరగాళ్లు హెచ్చరిస్తే వీధికుక్కలు కూడా భయపడవ్

**-: విజయసాయిరెడ్డి**



ఓడిపోయినవారు, ఒకప్పటి రౌడీషీటర్లు, చిల్లర నేరగాళ్లు వార్నింగ్‌లు ఇస్తే వీధికుక్కలు కూడా భయపడవని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా అనుసంధాన వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో ట్వీట్ చేశారు.

రాజకీయాల్లో విజేతలకు, హుందాగా ఉండే వారి మాటలకే సమాజంలో గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. పరాజితులు, ఒకప్పటి రౌడీ షీటర్లు, చిల్లర నేరగాళ్లు హెచ్చరికలు చేస్తే వీధి కుక్కలు కూడా భయపడవని విమర్శలు కురిపించారు. వచ్చే ఎన్నికల్లో గ్యారంటీగా గెలుస్తామనే ధీమా తెలుగుదేశం పార్టీలో ఒక్కడికీ లేదన్నారు.వివిధ జాతీయ సర్వేలలో వైసీపీ గెలుస్తుందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. అయితే దీనిపై పచ్చమీడియా సొంత కథనాలు వండీవారుస్తోందని విజయసాయి నిప్పులు చెరిగారు. ఏ జాతీయ సంస్థ సర్వే వచ్చినా అది ఫేక్, పెయిడ్ అంటూ పచ్చ మీడియా సొంత కథనాలు వండి వారుస్తోందని, మరి ఇండియా టుడే టీవీ సర్వే మాత్రమే అసలు సిసలు సర్వే అంటూ ఊదరగొడుతోందని పేర్కొన్నారు. పచ్చ పార్టీ గెలుస్తుందని చెబితేనే ఒరిజినల్, లేకపోతే ఫేకా? అని ఆయన ప్రశ్నించారు.

# పెద్ద కొట్టాల గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**-ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయండి**

**-ఇంటింటి ఓటర్ల జాబితా సవరణ పక్కాగా నిర్వహించండి**

**-ఆర్బికే, సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**

ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 26:
రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులు వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ చేయాలని గ్రామ వ్యవసాయ సేవకులను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శనివారం నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, సచివాలయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్ర పరిధిలో ఎంత మంది రైతులు పంట సాగు చేసుకున్నారు... ప్రధానంగా ఏ ఏ పంటలు వేశారనే వివరాలను విలేజ్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా ఆర్బికె పరిధిలో 250 ఎకరాలకు గాను 150 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేసుకున్నారని కలెక్టర్ నివేదించారు. రసాయనక ఎరువులు, బయో పెస్టిసైడ్స్ తదితర ఫిర్యాదులపై కలెక్టర్ ఆరా తీశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ గ్రామ సచివాలయాన్ని సందర్శించి హాజరు పట్టిక తో పాటు స్పందనకు సంబంధించిన రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఐడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) డేటాను పర్యవేక్షిస్తూ 54 మందికి బ్లాక్ టిక్ ఉండడానికి గల కారణాలేంటని వెల్ఫేర్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా చైల్డ్ ఐడి లేని కారణంగా బ్లాక్ టిక్ ఉందని కలెక్టర్ కు నివేదించారు. గుర్తించిన పిల్లలకు చైల్డ్ ఐడి ఎందుకు లేదని సిఆర్పి, ఎంఈఓ ను కలెక్టర్ ప్రశ్నించగా నీళ్లు నమలడంతో ఇద్దరిపై కలెక్టర్ సీరియస్ అవుతూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రాప్



అవుట్ పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంతోపాటు వికలాంగత్వ పిల్లలను చైల్డ్ భవిత సెంటర్లలో చేర్పించాలన్న చేర్పించాలన్నారు. డ్రాప్ అవుట్స్ ను ఓపెన్ స్కూల్స్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో కూడా చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి ఓటరు జాబితా పరిశీలనలో ఒక ఇంట్లో పది మంది ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న గృహాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు

# శ్రీ ఉమానమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధర పనులకు భూమిపూజ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 26:
నంద్యా మండలం అయ్యలూరు గ్రామంలో ఆలయ పెద్దలు, గ్రామ ప్రజలు, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీ నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిపీ మధుసూధన్రెడ్డిలు జీర్ణోదర పనులకు భూమిపూజ నిర్వహించారు. ముందుగా ఆలయ ఉమాసమేత నీలకంఠేశ్వర స్వామి: సాంప్రదాయాల ప్రకారం ముఖ్యఅతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామివార్లకు ఎమ్మెల్యేతో కలిసి ప్రత్యేక పూజలు అర్చకులు ఆలయ నిర్వహించారు. ఎమ్మెల్యే, మార్కెఫెడ్ చైర్మన్ పీవీనాగిరెడ్డి, పీపీ మధుసూధన్ రెడ్డిలు ఆలయాల జీర్ణోద్ధరణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు బసవేశ్వరరెడ్డి, ముఖ్యఅతిధులను ఘనంగా సన్మానించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను వారికి అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అయ్యలూరు గ్రామంలో పురాతన దేవాలయంగా ఉన్న శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పనులను చేపట్టేందుకు నేడు భూమిపూజ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గతంలోనే ఈ దేవాలయం జీర్ణోద్ధరణ పనులు చేపట్టవలసి ఉందని అయితే కోర్టులకు వెళ్లడంతో నిలిపోయాయన్నారు. అన్ని అడ్డంకులు తొలగిపోయాయని, ప్రభుత్వం దేవాదాయశాఖ సీజీఎఫ్ ద్వారా 75లక్షల నిధులు కేటాయించడం. జరిగిందన్నారు. నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైఎస్సార్సీపీ నాయకుడుబసవేశ్వరెడ్డి మాట్లాడుతూ పురాత దేవాలయం. గత ఎన్నో సంవత్సరాల నుండి శిథిలావస్థలో ఉండేదని, దేవాలయం జీర్ణోద్ధర పనులు చేపట్టేందుకు ముందుకు: వస్తే పలు కారణాల వల్ల చేపట్టలేక పోయామని, నేడు స్వామివారి కృపవల్ల అన్ని అడ్డంకులు తొలగి నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా జీర్ణోద్ధరణ పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ



కార్యక్రమంలో ఆలయ ఈఓ మాధనరెడ్డి, దేవాదాయశాఖ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# టీటీడీ పాలకమండలి లో గిరిజనులకు స్థానం కల్పించిన సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 26:
ఉపముఖ్యమంత్రి/గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడికి రాజన్న దొర కృషి తో టీటీడీ చరిత్రలోనే మొదటిసారి గా టీటీడీ పాలకమండలి లో గిరిజనులకు అవకాశం దక్కింది అని టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప అన్నారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలిలో గిరిజనులకు స్థానం కల్పించడం పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్ ) ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. శనివారం కర్నూలు నగరంలోని స్థానిక బిర్లా గేట్, జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట స్వీట్లు పంచి సంబరాలు చేసి అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి పిడికి రాజన్న దొరకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి /గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడికి రాజన్నదొర కృషి తో టీటీడీ పాలకమండలి చరిత్రలోనే మొట్టమొదటి సారి గిరిజనులకు స్థానం




కల్పించారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా టీటీడీ పాలకమండలి లో గిరిజనులకు స్థానం కల్పించాలని గిరిజన సంఘాలు కోరుతున్నప్పటికి గత ప్రభుత్వాలు గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసము చేసారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని నామినేటెడ్ పదవుల్లో గిరిజనులకు పదవులు ఇచ్చి గిరిజనులకు సామాజికన్యాయం చేసారన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు. భవిష్యత్తు లో కూడా మరిన్ని నామినేటెడ్ పదవులు గిరిజనులకు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ నాయకులు గౌతమ్, విద్యార్థి నాయకులు మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జాతీయ హోదాపై మౌనం

**- విమర్శలతోనే కేంద్రం ఎదురుదాడి -**

**విన్నపాలను పట్టించుకోని కేంద్రం**

హైదరాబాద్,ఆగస్ట్26 :
కాళేశ్వరం ప్రాజెక్ట్కు జాతీయహోదా విషయంలో కేంద్రం మౌనంగానే ఉంటుంది. అదలావుంటే అవినీతి అంటూ విమర్శలు చేస్తూ బాధ్యతారాహిత్యాన్ని చాటుకుంది. బిజెపి నేతలు కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ విమర్శలు చేస్తున్నారు. విమర్శల దాడిని పెంచారు. అయితే దానికి హోదా దక్కితే సాయం అందే అవకాశాలను మాత్రం పట్టించుకోవడం లేదు. అలా చేసివుంటే బిజెపికి కలసి వచ్చేది. కానీ అలాంటి ఆలోచన కానరావడం లేదు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానిని పలుమార్లు కలిశారని, నీతిఅయోగ్ సమావేశంలో రెండుసార్లు కలిశారని, పలుమార్లు కేంద్ర మంత్రులను కూడా కలిశారని టిఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. కాళేశ్వరానికి జాతీయహోదా, పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, ఎన్టీపీసీకి బొగ్గులింకేజీలు, గిరిజన విశ్వవిద్యాలయం, ఉద్యానవర్సిటీ, బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు, ఉద్యోగుల విభజన వంటి సమస్యలను పరిష్కారించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నా..వాటిని దాటవేసింది. నిజానికి విభజన తరవాత పారిశ్రామిక అభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో తెలంగాణ సిఎం కెసిఆర్ పోటీపడి పనులు చేపడుతున్నారు. అలాగే అభివృద్ధి కోసం పరుగులు తీస్తున్నారు. దేశంలో బహుశా ఈ మధ్యకాలంలో తెలంగాణలో జరిగినంతగా అభివృద్ధి మరే రాష్ట్రంలోనూ జరగలేదు. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా అభివృద్ధి నినాదంలో కెసిఆర్ పనిచేస్తున్న తీరు అంతర్జాతీయ సమాజాన్ని కూడా ఆకట్టుకుంటోంది. ఇది ఓ రకంగా శుభసూచకంగానే భావించాలి. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రం ఎలా ఉండాలన్న ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. విమర్శలను తట్టుకుని జవాబిస్తున్న విభిన్న తరహాలు ఈ రాష్ట్రాల అభివృద్ధికి ఓ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. కమిట్మెంట్ ఉన్న లీడర్లు సిఎంలుగా ఉండడంతో పనులు కూడా అదే కోవలో సాగుతున్నాయనడానికి తెలంగాణ ఉదాహరణ. లక్ష్యం మాత్రం అభివృద్ధి కావడం వల్ల పారిశ్రామికవేత్తలు సైతం పోటీ పడే పరిస్థితి ఏర్పడింది. అందుకే పారిశ్రామిక ప్రగతి ఈ మూడు నాలుగేళ్లలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అయితే ఇందుకు కేంద్రం కూడా ఉదారంగా ముందుకు రావాలి. అందుకు అనుగుణంగా చేయూతను ఇవ్వాలి. సమస్యలతో ఆడుకోకుండా పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి.



# ఘనంగా రెడ్ల ఘన చరిత్ర పుస్తక ఆవిష్కరణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
రెడ్ల ఘన చరిత్ర పుస్తకావిష్కరణ ను శనివారం మిడుతూరు మండల కేంద్రం లోని అచల పీఠం మరియు ఆశ్రమం పూర్ణానంద రాజయోగి లక్ష్మీనారాయణ,ప్రముఖ న్యాయవాది టి రఘునాథ రెడ్డి,రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వీరం మురళీధర్ రెడ్డి ,అచల పూర్ణానంద రాజయోగిని పోరెడ్డి లక్ష్మీదేవమ్మ మరియు గురువుల సమక్షంలో రెడ్ల ఘన చరిత్ర పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ పుస్తకావిష్కరణ లో వివిధ ప్రాంతాల నుంచి ఆర్ సి డి ఎస్ సంస్థ సభ్యులు మరియు రెడ్డి బందువులు, వివిధ ఆశ్రమాలకు చెందిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ,భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని దీపికా ఆత్మహత్యయత్నం పై సమగ్ర విచారణ చేపట్టాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:.
ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ చాగలమర్రి మండల కేంద్రంలో ఉన్నటువంటి కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దీపిక ఈరోజు ఉదయం టిఫిన్ తర్వాత పాఠశాల మేడపపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన చోటు చేస్తుందని,అయితే ఆ అమ్మాయి పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు అందరి ముందే మిద్దె పైకి ఎక్కి దూకుతుండగా చూస్తూ ఊరికే ఉన్నారు తప్ప ఎందుకు కాపాడలేకపోయారని, ఎందుకు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారాని, ఈ ఘటనకు పాఠశాల బోధన సిబ్బంది వేధింపులే కారణమని అందుకే ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని ఆరోపించారు. కావున ఈ ఘటన పైన సమగ్ర విచారణ చేపట్టాలని విద్యాశాఖ అధికారులను వారు డిమాండ్ చేశారు. చాగలమర్రి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థులకు రక్షణ కల్పించలేనటువంటి చాగలమర్రి కేజీబీవీ పాఠశాల ఎస్ఓ సునీత బాయ్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు జిల్లా విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అప్పటికి విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే చలో చాగలమర్రి కేజీబీవీ పాఠశాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు

# టీడీపీతోనే రాష్ట్రంలో ప్రజల భవిష్యతుకు గ్యారెంటీ.



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 26:
టీడీపీతోనే రాష్ట్రంలో ప్రజల భవిష్యతుకు గ్యారెంటీ ఉంటుందని మండల టిడిపి అధ్యక్షుడు ఉల్లి.మధు అన్నారు. శనివారం మహానంది మండలం శ్రీనగరం గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మ్యానిఫెస్టోలో చేయూత నిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం మహాశక్తి కన్వీనర్ గంగాదేవి,గోపవరం మాజీ మండల అధ్యక్షురాలు చింతం నాగమణి,శ్రీనగరం గ్రామ కమిటీ సభ్యులు పి.రంగమ్మ,ఇయర్నపాడు లక్ష్మి,డి. హుస్సేన్ బి,గ్రామ నాయకులు వై.హరిచంద్ర ప్రసాద్, షేక్ అబ్దుల్, పి. వెంకటేశ్వర్లు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాగంటి క్షేత్రంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని దంపతుల భూమిపూజ.

### -టీటీడీ నూతన కల్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం భూమిపూజ -రూ.3.30 కోట్లచే నిర్మాణం



ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 26:
నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి కల్యాణ మండపం స్థలదాత, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులు శనివారం భూమి పూజచేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కుటుంబసమేతంగా ఆలయ గర్భగుడిలో స్వామివారికి అర్చన, ప్రత్యేక అభిషేకాలు చేసారు. వారికి ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శాలువలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం వారు కళ్యాణమండపం నిర్మాణానికి సంబంధించి భూమిపూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ యాగంటి పరిసర ప్రాంతాల గ్రామస్తులు ,సామాన్య భక్తులు తక్కువ ఖర్చుతో వారి ఇంట జరిగే శుభకార్యాలు జరుపుకోవలన్న సేవా సంకల్పంతో ఈ కళ్యాణమండపం నిర్మాణ చేపట్టినట్లు తెలిపారు. తమ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం వితరణ గావిస్తున్న శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం సేవా ట్రస్ట్ తరపున కల్యాణ మండపం నిర్మాణం కొరకు ఎకరా స్థలం, రూ.30 లక్షలు కాంట్రిబ్యూషన్ ఇవ్వడంతో టీటీడీ దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు కార్పస్ ఫండ్ కింద నిధులను మంజూరు చేసిందని అన్నారు. ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటసాని తనయుడు , వైకాపా యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి, ఆయన సతీమణి కాటసాని రూపశ్రీరెడ్డి, ఎమ్మెల్యే కుమార్తె ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ తోట బుచ్చిరెడ్డి, శ్రీ ఉమామహేశ్వర స్వామి నిత్యాన్నదాన సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షులు మల్కిరెడ్డి దస్తగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దోనపాటి యాగంటిరెడ్డి, ట్రెజరర్ వై రామారెడ్డి, జమ్మి సుబ్బారెడ్డి, మహేశ్వర రెడ్డి ఆలయ పూజారులు మహేశ్ శర్మ, సత్యనారాయణ శర్మ, దేవేంద్రశర్మ, రాఘవేంద్ర శర్మ, కిషోర్ శర్మ,మంజునాథ్ శర్మ, కర్నూలుకు చెందిన కమలసాయి శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ కుమార్,టీటీడీ డీ ఈ మన్మధరావ్ పాల్గొన్నారు

# ఘనంగా మథర్ థెరీసా జయంతివేడుకలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
నంద్యాల పట్టంలోని పార్కురోడ్డు సమీపంలోని గల బాల అకాడమీ పాఠశాలలో మథర్ థెరీసా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ గారు ప్రిన్సిపల్ మాధవీలత గారు మాట్లాడుతూ పేదల పాలిటి పెన్నిధి అభాగ్యుల పాలిటి ఆశాజ్యోతి, దీనజనులకు దయామయి. కష్టాలలో ఉన్న వారికి కరుణామూర్తి . అందరికీ అమ్మ మదర్మథర్ తెరిస్సా ఆమె"1910" ఆగష్టు 26 న యుగోసావియా దేశంలో జన్మించారు. ఆమె పూర్తి పేరు ఆగ్నస్ బోజాక్షూ. ఆమె పుట్టింది ప్రాశ్చాత్య దేశంలోనైనా సేవలు అందించింది యావత్ ప్రపంచానికి 1950 లో మిష నరీ ఆఫ్ చారిటి ని కోల్ కత్తా లో స్థాపించి పేదలకు రోగగ్రస్తులకు, అనాధలకు, చిన్నపిల్లలకు, మరణశయ్య పై ఉన్నవారికి పరిచర్యలు చేసింది. ఆమె చనిపోయేనాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి హెచ్ఐవి /ఎయిడ్స్ కుష్టు క్షయ , వ్యాధి గ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహారకేంద్రాలను బాలల కుంటుంబ సలహా కార్యక్రమాలను అనాధశరణాలయాలను పాఠశాలలనుస్థాపించింది. ఆమె అందించిన సేవకు గుర్తింపుగా 1979 లో నోబుల్ బహుమతి 1980 లో భారత దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను పొందారు."నేను సేవ చేసి ప్రతివ్యక్తిలోనూ క్రీస్తును చూస్తాను నా చేతిని ఆయన చేతిలో పెట్టాను చివరి వరకు అన్నీ ఆయనే చూసుకుంటాడు". అని దైవాన్ని చూస్తూ అందరి పాలిట జీవన జ్యోతిగా కల్పవల్లిగా, కన్నతల్లిగా తన సేవలకు అందించి చిరస్మరణాయురాలిగా నిలిచింది. మథర్ థెరీసా అని మాట్లాడారు.

# టీడీపీకి చెందిన నాగేశ్వరరావు వైద్య ఖర్చులకు 8లక్షల రూపాయల అందజేత. -ఎమ్మెల్యే శిల్పా రవి

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 26:
నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన మాజీ టీడీపీ వార్డు సభ్యుడు నాగేశ్వరరావు గుండె వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధినుండి ఆపరేషన్ ఖర్చులకు 8లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసి ఆరోగ్యం కాపాడటం జరిగింది. ఈ మేరకు స్థానిక గ్రామంలోని నాగేశ్వరరావును ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి కలిసి ధైర్యం చెప్పి ఆరోగ్య జాగ్రత్తలను తెలియజేశారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని, ఎలిసి మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే బాధితుని కుటుంబం తరుపున ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు సీఎం జగనమోహన్రెడ్డికి, ఎమ్మెల్యేకు, బసవేశ్వరరెడ్డి, రవిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకుడు బసవేశ్వరరెడ్డి మాట్లాడుతూ... గత కొద్ది సంవత్సరాల నుండి గుండె జబ్బుతో అనారోగ్యంతో నాగేశ్వరరావు ఉన్నాడని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా గుండె నాళాలు మూసుకుపోయాయని ఆపరేషన్ చేయాలని, అయితే ఆరోగ్యశ్రీ కింద ఉన్న వాటి జాబితాలో ఈ వైద్యం లేదన్నారన్నారు. వెంటనే బాధిత కుటుంబ సభ్యులు తనను కలిసి సాయం కోరారని, ఎమ్మెల్యే రవిరెడ్డిని కలిసి సాయం కోరడం జరిగిందన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయం ద్వారా ఆపరేషన్ కొరకు ఎల్ సి ఏర్పాటు చేసి 8లక్షల రూపాయలను మంజూరు చేయించి ఆపరేషన్ చేయించారన్నారు. గతంలో బాధితుడు నాగేశ్వరరావు



టీడీపీలో వార్డు మెంబర్ గా ఉండేవారని, అయితే జగనన్న బాటలో పార్టీలు, కుల, మతాలు చూడమని, అందరికి సాయం అందించామన్నారు.

# ప్రతిష్టాత్మక జైవిక్ ఇండియా అవార్డుకు ఎంపికైన మహిళా రైతు పద్మజా.

### -ఈ ఆవార్డులకు ఎంపికైనా బాపట్ల జిల్లా మహిళా రైతు. -వచ్చే నెల 7న ఆవార్డుల ప్రధానోత్సవం

### -ప్రకృతి సాగుని ప్రోత్సాహిస్తున్న రైతు సాధికార సంస్థ

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రకృతి సాగు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నందుకు మన రాష్ట్రానికి ప్రతిష్టాత్మక జైవిక్ ఇండియా అవార్డు దక్కింది. ఈ అవార్డును ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించింది. జాతీయ స్థాయిలో మొత్తం 10 విభాగాల్లో 51 అవార్డులను వెల్లడించగా ఇందులో మన రాష్ట్రానికి 3 అవార్డులు దక్కడం విశేషం.
పల్నాడు జిల్లా అమరావతి మండలం అత్తలూరులో ఉన్న అత్తలూరుపాలెం ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్పీఓ), బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం చిమటావారిపాలెంకు చెందిన గనిమిశెట్టి పద్మజ కూడా జైవిక్ ఇండియా అవార్డులకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 7న ఢిల్లీలో జరగనున్న 'బయోఫ్యాక్ ఇండియా నేచురల్ ఎక్స్పో'లో ఈ అర్హులైన వారిని సత్కరించనున్నారు.
అత్యుత్తమ సాగుతున్న అవార్డులు పొందిన బాపట్ల జిల్లా మహిళా రైతు పద్మజా
రైతు ఉత్పత్తిదారుల సంఘం కేటగిరిలో అత్తలూరు పాలెం ఆర్గానికి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ కు జైవిక్ ఇండియా అవార్డు దక్కింది. ఈ కంపెనీ పరిధిలో 400 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో తమ గ్రామాల పరిధిలోని ఇతర రైతులకు అవసరమయ్యే జీవ ఎరువులను అందజేస్తున్నారు.
ఇలానే ఉత్తమ ప్రకృతి వ్యవసాయ మహిళ కేటగిరిలో బాపట్ల జిల్లాకు చెందిన గనిమిశెట్టి పద్మజ కు జైవిక్ అవార్డుకు ఎంపికైంది. ఆమె గత నాలుగేళ్లుగా సేంద్రియ సమీకృత వ్యవసాయం చేస్తోంది. ఆమె తనకు ఉన్న ఎకరం పొలం ద్వారా రూ.1.5 లక్షల ఆదాయం అర్జిస్తోంది. అలానే పశువుల పెంపకం ద్వారా రూ.60 వేలు, కషాయాల విక్రయాల ద్వారా మరో రూ.5 వేలు సంపాదిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వాల కోటాలో ఏపీ ఉత్తమ ప్రభుత్వంగా నిలిచి జైవిక్ ఇండియా అవార్డుకు ఎంపికైంది.



# ఘనంగా మదర్ థెరీసా జయంతి వేడుకలు




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, మదర్ థెరీసా జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి వెంకటసుబ్బయ్య , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యన్ .లక్ష్మణ్, దళిత బహుజన ఐక్య కార్యాచరణ సంఘం గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి,మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మఈ ప్రపంచంలో ఐక్యమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతోమంది అనాధలకు ప్రేమను పంచినది మదర్ థెరిసా అని అన్నారు.

# సీనియర్ పాత్రికేయులుకు అండగా ఉంటా - ఎమ్మెల్యే శిల్పా రవి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
నంద్యాల పట్టణంలో సీనియర్ పాత్రికేయులు షరీఫ్ కు అండగా ఉంటానని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు.గత 35 ఏళ్లుగా వివిధ ప్రధాన పత్రికల్లో ఇంచార్జ్ గా పనిచేశారు.కొద్దిరోజుల క్రితం కాలుకు దెబ్బ తగలడం,సుగర్ వ్యాధి గ్రస్తులు కావడంతో వైద్యులు కాలు తీసివేశారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ఆయన ఇంతివద్దకు వెళ్ళి పరామర్శించారు.వైద్య ఖర్చులు వైయస్సార్ అర్గోగ్య శ్రీ ద్వారా ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సొంత నిధులతో జైపూర్ కాలు ఏర్పాటుచేస్తామని శిల్పా పేర్కొన్నారు.ఆర్థికంగా తన వంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు.ఆయన వెంట కౌన్సిలర్ మనోరంజనీ,వైసిపి నాయకులు ఎద్దు రవి పాల్గొన్నారు.

# కౌలు రైతులకు అండగా నిలవాలి

### - వారికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వాలి

ఏలూరు,ఆగస్ట్26
అధికారంలోకి వస్తే కౌలురైతులకు వెన్నుదన్నుగా ఉంటామని చెప్పిన విధంగా వైఎస్ జగన్ తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు. సాగు భారమై రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా జిల్లా రైతాంగాన్ని పట్టించుకునే నాథుడే లేకపోయాడు. జిల్లాలో రెండున్నర లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. జిల్లా వ్యవసాయ సాగులో 70 శాతం వీరే చేస్తున్నారు. అయితే బ్యాంకులు మాత్రం అసలు సాగుదారుడైన కౌలురైతులకు కాకుండా పట్టణాల్లో వ్యాపారాలు చేసుకునే భూయజమానులకు రుణాలిస్తున్నాయి. దీంతో వాస్తవ సాగుదారుడైన కౌలురైతు అప్పుల ఊబిలో చిక్కుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నాడు. ఏటేటా కౌలు రైతు పరిస్థితి దారుణంగా తయారవుతోంది. బ్యాంకులు రుణాలివ్వకపోవడంతో పెట్టుబడుల కోసం అన్నదాత వడ్డీ బకాసురుల ఉచ్చులో చిక్కుకుంటున్నాడు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలోనూ ఇదేవిధంగా వడ్డీవ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకున్న కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీంతో సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన అప్పటి ప్రభుత్వం 2011లో కౌలురైతులకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా గ్రామసభలు నిర్వహించి ఎల్ఇసి కార్డులు
అందజేసి వాటి ఆధారంగా రుణాలిచ్చే విధంగా చట్టంలో పొందుపరిచారు. అయితే అవి నేటికీ సరిగ్గా అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వానికి కౌలురైతులపై కనికరం లేకుండా పోయిందనడానికి ఎల్ఇసి కార్డులిచ్చి చేతులు దులుపుకుంది. రైతుమిత్ర, ఎల్ఇసి కార్డుల ద్వారా కౌలురైతులకు ఇచ్చిన రుణం జిల్లా వ్యవసాయ రుణప్రణాళికలో ఒకటిన్నర శాతం మాత్రమే అని తెలుస్తోంది. బ్యాంకులు ముఖం చాటేయడం తో గత్యంతరం లేని పరిస్థితుల్లో కౌలురైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. పెట్టుబడి తడిసి మోపెడవుతున్నా.. ప్రభుత్వం నుంచి కనీసం సాయం అందకుండా పోయింది. కౌలురైతులకు రుణాలిచ్చేందుకు బ్యాంకులు ససేమిరా అంటున్నాయి. దీంతో అన్నదాత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికైనా కౌలురైతులకు రుణాలందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ముందుముందు పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే ప్రమాదం కన్పిస్తోంది.

# జర్నలిస్టుల రక్షణకు



# ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి.

**- అక్రమాలపై వార్తలు రాస్తే దాడులు చేస్తారా? - రానున్న ఎన్నికల్లో శిల్పా కుటుంబం మూల్యం చెల్లించక తప్పదు.**

**-వీరారెడ్డి గన్ లైసెన్స్ ను రద్దు చేయాలి - అధికార అండతోనే దాడులు**

**-ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు - మద్దతు ప్రకటించిన బిజెపి నాయకులు**

**-జర్నలిస్టులకు అండగా నిలుస్తాం వామపక్షాలు ప్రజా సంఘాలు.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఇచ్చిన వెంటనే ఎస్సీ ఎస్టీ తరహాలో జర్నలిస్టుల రక్షణ కొరకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని ఇటీవల నంద్యాల జిల్లాలో జరిగిన యువగలం పాదయాత్ర లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్న ప్రకటించారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి రక్షణ కల్పిస్తామని, పాత్రికేయులకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మహానంది పాత్రికేయులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తి వేయాలని కోరుతూ ఎపియుడబ్ల్యూజె నంద్యాల కమిటి ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 5వ రోజుకు చేరుకున్నాయి. పాత్రికేయుల దీక్షలకు ప్రధాన పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతుగా నిలిచాయి. దీక్షల్లో జిల్లా కార్యదర్శి ఉస్మాన్ బాన, నాగమణి, రాణి, రామసుబ్బయ్య,భరత్ కుమార్, సల్మోరాజ్, ఇమ్రాన్, హుసేన్ బాష, మోసిస్ రాజు, శోభారాణి, బాధితులు మధులు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర, కార్యవర్గ సభ్యుడు మేడా మురళీధర్, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు పెసల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు శివ నరసింహగౌడ్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, చంద్రశేఖర్, రమేష్, నాగేశ్వరరెడ్డి, రాధాకృష్ణలు ప్రారంభించారు. బిజెపి నాయకులు మేడా మురళీధర్ మాట్లాడుతూ అధికార పార్టీ అండతోనే వైసిపి నాయకులు దారులకు దిగుతున్నారన్నారు. పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్డెక్కడం. ఎక్కడా లేదన్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ సమస్యను అర్థం చేసుకొని జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాత్రికేయులు చేస్తున్న న్యాయ పోరాట దీక్షలకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ అవినీతి, అక్రమాలపై వార్తలు రాస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చేది పాత్రికేయులన్నారు. అక్రమ కేసులు పెట్టడం. దారుణమన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మద్దతుతోనే దాడులు జరిగాయని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారు అధికార పార్టీ అండతో కాలర్ ఎగరేసుకొని తిరుగుతుండటం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా గన్ లైసెన్స్ లను ఇస్తుందన్నారు. పాత్రికేయునిపైనే గన్ పెట్టిన వీరారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు? శిల్పా కుటుంబం చేసే ఆరాచకాలకు రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్న దృష్టికి జర్నలిస్టులపై దాడులు మరియు అక్రమ కేసుల సంఘటనలను తీసుకెళ్లి జర్నలిస్టుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. శిల్పా కుటుంబ చేస్తున్న ఆరాచకాలను వదలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. వీరారెడ్డి గన్ లైసెన్స్ ను ఎందుకు రద్దు చేయలేదన్నారు. తక్షణమే ఈ విషయంపై జిల్లా ఎస్పీ స్పందించాలని కోరారు. పాత్రికేయులకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామసుందర్లాల్, జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ అలియాస్ మధుబాబు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ బాషతోపాటు గౌరవ సలహాదారు కనకరాజు, ప్రదీప్, లెజెండ్ శీను, విజయ్, శరత్, హిదాయత్, చల్లా మధు, ఫెరోజ్, బాలు నాయక్, జనార్ధన్, మధు గౌడ్, పరమేశ్వరయ్య, గాలి. రవిరాజ్, అంకిరెడ్డి, రమేష్ లు పద్దతుగా నిలిచారు. దీక్షలను ఆర్యవైశ్య సంఘము ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ మదర్ గుప్తా, నంద్యాల మండల అధ్యక్షులు నాగరాజు, బేతంచెర్ల ఆర్యవైశ్య ప్రతినిధులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సతీష్, వైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాజులు దీక్షలో కూర్చున్న పాత్రికేయులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా శ్యామసుందర్ గుప్తా మాట్లాడుతూ పాత్రికేయుల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజా సంఘం పత్రికలకు, పాత్రికేయులకు సముచిత స్థానం. ఉందన్నారు. ఆ వ్యవస్థలపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు.

